క్లుప్తంగా

అయ్యప్ప సన్నిధిలో ఎమ్మెల్యే అన్నా పూజలు



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్లలోని అయ్యప్పస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప జన్మదినం సందర్భంగా ఎంపీపీ మురళీకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలు, నగరోత్సవంలో అన్నా పాల్గొన్నారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ చేసిన కృషిని వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉడుముల గురవారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రామనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, సర్పంచ్ గోసుల అనురాధ, ఎంపీటీసీ ధనలక్ష్మి, బంగారురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి



వేములకోటలో కవాతు చేస్తున్న పోలీసులు

మార్కాపురం రూరల్: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మార్కాపురం రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ సూచించారు. మండలంలోని వేములకోట గ్రామంలో మంగళవారం సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైఎస్సార్ సీపీతోనే మహిళా సాధికారత



ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీతోనే మహిళా సాధికారత సాధ్యమని గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని మిట్టమీదిపల్లెలో ఆమె మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి వారి ప్రయోజనాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. వైస్ చైర్మన్ కాతా దీపికా, కౌన్సిలర్లు దేమా చౌడేశ్వరి, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, నాసరి సుభాషిణి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండారు నిర్మలాదేవి, కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్‌వలి, నాయకులు నాసరి శ్రీను, దేమా శ్రీరాములు, పాలుగుళ్ల అనసూయమ్మ, ఇప్పాల వెంకటేశ్వర్లు, ఓబయ్య, నరసింహులు, రమణ పాల్గొన్నారు.

కిడ్నాప్ కలకలం

దొనకొండ: పిల్లలను అపహరించే ముఠా కలకలం సృష్టించిన సంఘటన దొనకొండలో మంగళవారం వెలుగుచూసింది. ముఠా నుంచి తప్పించుకున్న ఓ విద్యార్థి తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక శివాజీనగర్‌కు చెందిన లక్ష్మణరావు కుమారుడు ఉదయ్ గణేష్ సాయి విజ్ఞాన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుంచి ఇంటికి వెళ్తుండగా రైల్వేస్టేషన్ నుంచి శివాజీనగర్ వైపు వెళ్లే దారిలో నిరుపయోగంగా ఉన్న రైల్వే క్వార్టర్స్‌లో అగంతకులు మంకీ క్యాప్‌లు ధరించి వ్యాన్‌తో ఉన్నారు. ఇంటికి వెళ్తున్న విద్యార్థి ఉదయ్ గణేష్‌ను గమనించి దుండగులు దగ్గరకు వెళ్లారు. నోరు మూసి వ్యాన్ వద్దకు తీసుకెళ్లి ఎడమ చేతికి మిషన్‌తో మత్తు ఇచ్చే ప్రయత్నం చేశారు. బాలుడు తప్పించుకుని పరుగు తీసి ఇంటికి వెళ్లాడు. తల్లిదండ్రులకు విషయం తెలపగా వారు ఆ ప్రాంతం చేరుకునేసరికి అగంతకులు అప్పటికే వెళ్లి పోయారు. ఈ విషయమై ఎస్‌ఐ సంపత్‌కుమార్‌ను వివరణ కోరగా సంఘటన జరిగిన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు పరిశీలించామని, తమకు ఆనవాళ్లు కనిపించలేదన్నారు.

ఇంటింటా ప్రచారం



దొనకొండ: మండలంలోని మల్లంపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం అనే కార్యక్రమం 28వ బూత్‌లో ప్రారంభించారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. నాయకులు గుమ్మా ఆదినారాయణ, కాలూరి అజయ్‌రమణ, ఇస్మాయేల్, యరగొర్ల బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త ఓ సైనికుడే..

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి కార్యకర్త ఒక సైనికుడేనని ఆ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి కుల,మత,వర్గ, రాజకీయ వ్యత్యాసాలు చూడకుండా అర్హులకు అభివృద్ధి-సంక్షేమ పథకాలు అందించి జనరంజక పాలన కొనసాగించారన్నారు. ఇక్కడ ఆదర్శ పాలన అందించి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయాలతో నేడు అన్ని విధాలా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. రైతులకు పంటలు సమృద్ధిగా పండి వాటికి గిట్టుబాటు ధరలు వచ్చి రైతులు ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పర్యటన త్వరలో జిల్లాకు ఉన్నందున, ప్రతి కార్యకర్త సమాయత్తమై ఆయనకు సంఘీభావం తెలిపాలన్నారు. నియోజకవర్గంలో 20 ఏళ్లలో బూచేపల్లి కుటుంబం చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. మేలో జరిగే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. దర్శి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామని డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య, పార్టీ మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య, సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, ఎం.నాగేశ్వరరావు, కాసు భాస్కరరెడ్డి, బొమ్మనబోయిన మహేష్, నక్కా రామకృష్ణ, ఎంపీటీసీలు బుల్లం వెంకటనర్సయ్య, కానాల శివారెడ్డి, ఆవుల లక్ష్మివెంకటరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, వీరగంధం కోటయ్య, నుసుం ప్రతాపరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, నారు శ్రీనివాసరెడ్డి, బొరిగొర్ల గోవిందు, నుసుం సుబ్బారెడ్డి, వెంకట రమణ, రమణారెడ్డి, చిన సుబ్బయ్య పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

గిద్దలూరు రూరల్: జగనన్న సంక్షేమ పథకాలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని గిద్దలూరు అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని కొంగలవీడు, తంబళ్లపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఇంటింటా తిరిగారు. తొలుత ఆయా గ్రామ ప్రజలు నాగార్జునరెడ్డికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకం గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చేయాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజలతో మమేకం అవుతూ విస్తృత స్థాయిలో పనిచేద్దామన్నారు. గ్రామాల్లోని ప్రజల ఆదరణ అభిమానాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి వాటిని పరిష్కరించడంలో తాను సిద్ధహస్తుడని గుర్తుచేశారు. 365 రోజులు తాను ప్రజా సేవలోనే కొనసాగుతూ నిరంతరం ప్రజల మధ్యలోనే ఉంటానన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి.. గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, కొంగలవీడు సర్పంచి లక్ష్మీప్రసన్న, తంబళ్లపల్లె సర్పంచి రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు భూపాల్‌యాదవ్, శివారెడ్డి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

● పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే అన్నా



ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న గ్రామస్తులు

మార్కాపురం టౌన్: వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ నేతలకు మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి అన్నా రాంబాబు దిశానిర్దేశం చేశారు . మంగళవారం మార్కాపురంలోని తన నివాసంలో రాయవరం గ్రామానికి చెందిన నాయకులతో అన్నా మాట్లాడారు. మే 13న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. గ్రామానికి చెందిన 25 మంది ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి, తమ్మిశెట్టి ఆంజనేయులు, ఉప్పు వెంకటరమణ, వాసు, శేషఫణి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే చర్యలు

● దర్శి నియోజకవర్గ ఎన్నికల అధికారి లోకేశ్వరరావు



మాట్లాడుతున్న ఆర్‌ఓ లోకేశ్వరరావు

ముండ్లమూరు: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దర్శి నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎన్నికల సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరణ కోసం సీ విజిల్ యాప్‌ను ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. గ్రామాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు ప్రజలను ప్రభావితం చేసే విధంగా ఉంటే వెంటనే వాటిని తొలగించాలన్నారు. గ్రామ స్థాయిలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా అందుకు పంచాయితీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, మహిళా సంరక్షణ కార్యదర్శులదే బాధ్యతన్నారు. ప్రజలు తమ ఇంటి లోపల ఇతరులకు కనిపించకుండా నేతల ఫొటోలు పెట్టుకుంటే వాటి జోలికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో రాజకీయ పార్టీల జెండాలు, ఫ్లెక్సీలు, గోడలపై రాతలు ఉండకూడదన్నారు. నిత్యం తమకి కేటాయించిన గ్రామాల్లో పర్యటించి నిఘా పెట్టాలన్నారు. గ్రామాల్లో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని గుర్తించి వారికి నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నంత కాలం గ్రామ స్థాయిలో ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరిగినా ఎన్నికల సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. తహసీల్దార్ మధుబాబు, ఎంపీడీఓ శంకరరావు, వజ్జా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజల జీవనశైలిని పెంపొందించాలి

● డీఐఎంహెచ్‌ఓ పద్మావతి



మాట్లాడుతున్న డాక్టర్ పద్మావతి

మార్కాపురం: సమాజంలోని ప్రజల జీవనశైలిని పెంపొందించేందుకు కమ్యూనిటీ హెల్త్ అధికారులు కృషి చేయాలని డీఐఎంహెచ్‌ఓ డాక్టర్ కె.పద్మావతి సూచించారు. మంగళవారం స్థానిక అర్బన్ హెల్త్ సెంటరులో న్యూరా హెల్త్ ఆధ్వర్యంలో సీహెచ్‌ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని చెప్పారు. వ్యాధి బారిన పడిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యశాలకు వెళ్లేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, న్యూరా హెల్త్ నుంచి డాక్టర్ వాసవి, మెడికల్ ఆఫీసర్ శ్రవణ్‌తేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి



దానాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషిచేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ జోన్ చైర్మన్ డాక్టర్ జాబ్ దానంకు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకరవ్గ అభ్యర్థి అన్నా రాంబాబు సూచించారు. జోన్ చైర్మన్‌గా ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. అభినందించిన వారిలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ షంషేర్‌ఆలీబేగ్, ఏఎంసీ డైరెక్టర్ పీఎల్‌పీ యాదవ్, ఫాదర్ ఏలియా, హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్, జీసస్ కాల్స్ మేనేజర్ కె.వరప్రసాద్, హ్యూమన్ రైట్స్ నాయకులు రత్నబాబు, కె.రాజుకుమార్, బోసు తదితరులు పాల్గొన్నారు.

పట్టాభి రాముడి ప్రతిష్ఠ మహోత్సవం ప్రారంభం



ముస్తాబైన పట్టాభిరామచంద్రస్వామి ఆలయం

కొనకనమిట్ల: మండలంలోని బచ్చలకూరపాడు పంచాయతీ మెట్టువారిపల్లిలో నూతనంగా నిర్మించిన పట్టాభి రామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా వేద పండితులు యాగశాల సంస్కరణలు, గంగానయనం, గోపూజ, గణపతి పూజ నిర్వహించారు. బుధవారం విగ్రహాల గ్రామోత్సవం, ఆంజనేయస్వామి, విమానగోపుర శిఖర, కళశ ప్రతిష్ఠ, గురువారం ధ్వజ స్తంభ ప్రతిష్ఠ, శాంతి కల్యాణం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు చెన్నకేశవస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

మార్కాపురంటౌన్: శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేవస్థానంలో పాత ధ్వజస్తంభం, అష్ట దిక్పాలకుల పీఠం బాలాలయం (తొలగించుట) చేస్తున్నట్లు వివరించారు.

నేడు 'అన్నా' ఎన్నికల ప్రచారం

కొనకనమిట్ల: ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి అన్నా రాంబాబు మండంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరా శంకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు వెలుగొండస్వామి ఆలయంలో పూజల అనంతరం నాగిరెడ్డిపల్లిలో ఎన్నిల ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం కె.నాగంపల్లి, మర్రిపాలెం బీసీ కాలనీ, మర్రిపాలెం, గుర్రాలమడుగు, రేగుమానిపల్లి, వద్దిమడుగు, ఎదురాళ్లపాడు, తువ్వపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే అన్నా, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ప్రజలను కలిసి సంక్షేమ లబ్ధిని వివరిస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ పరిధిలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. వాహనాలను ఇష్టారీతిగా పార్కింగ్ చేయకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పార్కింగ్ నిబంధనలు పాటించనివారికి కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా విధించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రజలు, చిరువ్యాపారులు సహకరించాలని కోరారు. సీఐ వెంట ఎస్సై రెహమాన్, ట్రాఫిక్ ఇన్‌చార్జి అల్లావుద్దీన్, సిబ్బంది ఉన్నారు.

జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందాం..

● తాటిపర్తి చంద్రశేఖర్



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో తాటిపర్తి చంద్రశేఖర్

పుల్లలచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందరం కృషి చేయాలని వై.పాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని సిద్ధనపాలేనికి చెందిన 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు జగనన్న చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. పేదలందరికీ పారదర్శకంగా పథకాలు అంది వారి జీవితం మరింత మెరుగు పడాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. పార్టీలో చేరిన వారిలో మాలపాటి చిన్నచంద్రయ్య, చంద్రయ్య, పెద్ద నర్సింగోలు, కిషోర్, ఎస్.కృష్ణ, జి.బాలయ్య, ఎం.ఏసయ్య, ఎం.వెంకటయ్య, హనూక్ ఉన్నారు. గడ్డం సుబ్బయ్య, మాడమంచు బాలయోగయ్య, రామస్వామి, పేరయ్య పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డి కేసులో రాజకీయ ప్రమేయం లేదు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ సమీముల్లా

దర్శి: బిజ్జం శ్రీనివాసరెడ్డి కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని సీఐ సమీముల్లా స్పష్టం చేశారు. స్థానిక సీఐ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు ఆయన వెల్లడించారు. సీఐ సమీముల్లా మాట్లాడుతూ బిజ్జం శ్రీనివాసరెడ్డిని పోలీసులు బెదిరించారని ఓ పత్రికల్లో వచ్చిన కథనాన్ని ఆయన ఖండించారు. శ్రీనివాసరెడ్డి తన ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడుపుతూ ఉల్లగల్లుకు చెందిన తప్పెట నాగభూషణాన్ని ఢీకొట్టడంతో కాలు విరిగిందని చెప్పారు. క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముండ్లమూరు పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. తొలుత వారిద్దరూ రాజీ పడి డబ్బుల విషయంలో తేడా రావడంతో కేసు వివాదమైందన్నారు. ముండ్లమూరు ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి

● ఏపీఐఐసీ చైర్మన్ జంకె



మిట్టమీదిపల్లిలో మాట్లాడుతున్న జంకె

మార్కాపురం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నకు అందరూ అండగా నిలవాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు. మండలంలోని మిట్టమీదిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పాలన కొనసాగేందుకు రానున్న 40 రోజులు కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఆయన వెంట వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, మాజీ ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మిట్టమీదిపల్లి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌ఓలు కీలకం

● సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

పొదిలి రూరల్: ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌ఓలు(బూత్ లెవెల్ ఆఫీసర్లు) ఎంతో కీలకమని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొదిలి, కొనకనమిట్ల మండలాల బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో సమీక్షించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యోగులుగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం గౌరవంగా భావించాలన్నారు. ఈ ప్రక్రియలో చిన్న తప్పు కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తుందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాజకీయ నాయకులు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార వాహనాలు తిప్పినా, ఇంటింటి ప్రచారం చేసినా, బహిరంగ సమావేశాలు నిర్వహించినా ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేయాలని ఆదేశించారు. ఏ చిన్న సందేహం ఉన్నా వెంటనే పైఅధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ మహమ్మద్ జియా ఉల్‌హక్, ఈఓఆర్డీ కృష్ణ, బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఎన్ని కూటములొచ్చినా మళ్లీ జగనన్నే సీఎం



పొదిలి 1వ వార్డులో ప్రచారం చేస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జత కట్టి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి సీఎం కావడం తథ్యమని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మంగళవారం పొదిలి 1,2 వార్డుల్లో దర్శి రోడ్డులోని ఎస్ఎస్ఆర్ అపార్టమెంట్, రాజీవ్‌నగర్, బాప్టిస్టుపాలెం, లక్కిశెట్టిపాలెం, టైలర్స్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు యర్రం వెంకటరెడ్డి, రబ్బానీ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు కూటమికట్టి వస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు గుజ్జుల రమణారెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు యక్కలి శేషగిరిరావు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసులురెడ్డి, ఎస్‌కే నూర్జహాన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో శ్రీలేఖ

యర్రగొండపాలెం: రాజకీయ పార్టీలకు చెందిన వారంతా ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రిటర్నింగ్ అధికారి పి.శ్రీలేఖ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో డబ్బులు పంచడం, ఓటర్లకు ప్రలోభాలు పెట్టడం లాంటివి చట్టరీత్యా నేరమన్నారు. పార్టీలకు సంబంధించిన జెండాలను ఎగురవేయడం, మైకులు ఏర్పాటు చేసి ప్రచారం చేయడం, అనుమతిలేకుండా సభలు నిర్వహించడం లాంటివి నిషేధించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో 144వ సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులు గుంపులుగా తిరగడం లాంటివి చేయకూడదని, ఆ విధంగా ప్రవర్తించిన వారిపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందని సీఐ రాములు నాయక్ హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై ఎస్.సుదర్శన్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని తహసీల్దార్ శ్రీనివాసులు మంగళవారం ప్రకటనలో కోరారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రాజకీయ నాయకులు, అధికారులు నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు వీఆర్వోలు వెంటనే తొలగించాలని ఆదేశించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న వలంటీర్లు, సచివాలయ సిబ్బంది రాజకీయ పార్టీల తరఫున ప్రచారం చేయరాదని చెప్పారు.

రాచర్ల: వివిధ పార్టీలకు సంబంధించిన ఎన్నికల ప్రచారాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని గిద్దలూరు సీఐ దాసరి ప్రసాద్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివిధ పార్టీలకు సంబంధించిన మండల, గ్రామాల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకుని పార్టీ ప్రచారాలకు కచ్చితంగా అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా ప్రచారం చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీల పేరుతో గొడవలు చేసుకుని పోలీసు స్టేషన్‌కు వస్తే ఇరుగురిపై బైండోవర్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందుకు గురి చేయకుండా ఎన్నికలను సజావుగా చేసుకోవాలని నాయకులకు తెలిపారు. ఎస్‌ఐ వి.హరిబాబు, ఏఎస్‌ఐ ఆదిశేషయ్య, హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య పాల్గొన్నారు.